# ద్రవ్యమూల్యో - మానవ విలువలు

మూలం : మహాశ్వేతాదేవి
అనువాదం: ఆర్. వి. లక్ష్మీదేవి.

పరశురాముడు ఒకసారి మాతృహత్య చేసేడు. కాని దివ్యేందు ఆరుసార్లో ఏడుసార్లో ఆ పనే చేసేడు. తల్లిని ఎన్నోజబ్బులతో బాధపడనిచ్చి చంపేసాడు. మరణశయ్య మీద వుంచేసేడు. తండ్రిని అయిదుసార్లు చంపిన తరువాతనే ఆగేడు దివ్యేందు. దురదృష్టవశాత్తూ, అన్నదమ్ములనీ, అక్క చెల్లెళ్లనీ అంత సులభంగా ఖూనీ చెయ్యలేక పోయేడు. కారణం, వాళ్లు ఒప్పుకోలేదు. లలితకి అన్నీ వివరంగా చెప్పేడు. "నువ్వు నా భార్యవి. నీకు తెలియాలి" అన్నాడు.

లలిత, "ఈ సారి నా వంతా?" అని అడిగింది.

"ఉహూ, కాదు." అన్నాడు దివ్యేందు, తల అడ్డంగా తిప్పి," ఏ కారణం చేత చెల్లీ తమ్ముళ్ల విషయంలో, సులువు కాలేదో, సరిగ్గా ఆ కారణం చేతనే, నిన్ను చంపడంకూడా సులభం కాలేదు" అన్నాడు.

"చూసిన వాళ్లు, బయటబాగానే, అక్కడికి,ఇక్కడకితిరుగు తున్నారే!" అంటారు అవునా?"

"అవును. అందరి కళ్ల ముందు, ఆఫీసుకి చకచకా నడచి వెళ్లి రావడం మానవు కదా!"

"మీరు వద్దంటే మానేస్తాను.

" ఒద్దు, ఒద్దు" దివ్యేందుకి నిజంగా భయం వేసింది. " పెళ్లితో పాటు రోమాన్సు కలిపెయ్యకు. మా స్నేహితులలో ప్రతి ఒక్కరం, వెతికి, చూసి, ఉద్యోగం చేస్తున్న పిల్లల్ని చేసుకున్నాం_"

" మ్యారేజ్ ఆఫ్ కన్వీనియన్స్, అవునా?"

"అవును"

"పెళ్లికి ముందు కాస్త రోమాన్సు?"

"అది ఉపోద్ఘాతం, అసలు నవల మనం ఎలా రాస్తామో, అలాగే ఆ రోమాన్సు, ఉపోద్ఘాతం". అందుకే అన్నాను, నిన్ను చంపడం అదీ చెయ్యడం సులువేం కాదు. నువ్వు ఆఫీసుకీ దానికీ, బయటకి వెడుతూవుండు. బైదిబై, నీ నడక కొద్దిగా మార్చుకోవాలి, చూడ్డానికేం బాగుండదు. మగ వాళ్ల నడకలా వుంటుంది.

"నడక చాలా కష్టమే! నాకు విచారంగా వుంది."

"ఎందుకూ?"

"నేను నా నడక మార్చుకోలేనందుకు, అది సరే నా మీద మీకు పూర్తిగా అధికారం వుంది, అయినా మీరు నన్ను హత్య చెయ్యలేరు. నా దగ్గర నుంచి మీరు రాబట్టుకోవలసినదెంతవుందో, ఎంత మోసపోతున్నారో అని ఆలోచిస్తున్నాను."

"ఆహా! నా దగ్గర నుంచి నువ్వు మాత్రం పొందవలసింది లేదా? లలితా?"

"వుందా? నిజంగా?"

"ఏమైనా అడుగుతావా?"

"లేదు, ఎప్పుడు ఏది గుర్తుకి వస్తే అది రాసివుంచుకుంటాను. సరేనా?"

"నా మాటలు కటువుగా వున్నట్టున్నాయి కదూ?"

"లేదు, మీరు చక్కగా మాట్లాడుతారు. మీతో ఎప్పుడూ, బహుశ, చాలా చాలా తియ్యటి మాటలు మాట్లాడాలి కాబోలు, అవునా?"

"తప్పకుండా, మేము, అంటే, నేను, మా స్నేహితులం అందరం తియ్యటి మాటలు చెప్పి, కాకాలు పట్టే బ్రతుకుతున్నాం." అన్నాడు దివ్యేందు.

తియ్యటి మాటలు చెప్పి, చమ్చాగిరీ చేసికూడా, బ్రతకవచ్చు నన్న విషయం లలితకి తెలియదు. కష్టపడి చదువుకుంది. మెరిట్‌తో వుద్యోగం సంపాదించుకుంది. కష్టపడి పనిచేసి ఉద్యోగంలో ఉన్నతి కూడా పొందింది. కాకాలు పట్టడం తెలిస్తే బహుశ ఇంత కష్టపడి వుండక పోను.

"చిన్నప్పుడు చదువు విషయంలో గానీ, ఇంట్లో వాళ్లకి మస్కా కొట్టి మంచి మంచి బట్టలు కుట్టించుకోడంగానీ, ఈ ఉద్యోగం సంపాదించుకోడం, ఇక్కడా అక్కడా పత్రికల వాళ్లని పట్టుకుని, రాసినవి అచ్చువేయించుకోడం, మద్రాసీ ట్యూటర్లని పోగేసి, పిల్లల ట్యూషనుకి కుదుర్చుకోడం, గవర్నమెంటు ఆసుపత్రులనుంచి డబ్బు ఖర్చు లేకుండా మందులు సంపాదించడం, ఏదో స్వల్పమైన వ్యయంతో సర్టిఫికెట్లు సృష్టించి ఇళ్లూ,కార్లూ సంపాదించడం ___ ఇలాంటి వన్నీ, మనుషుల్ని కాకాలు పట్టే చేస్తున్నాం, నేనూ, మా స్నేహితులమంతా. నీకు నన్ను చూస్తే అసహ్యం వేస్తున్నదా?" అన్నాడు దివ్యేందు.

"లేదు, లేదు. అసహ్యించుకుంటే ఎలా గడుస్తుంది?"

కాకాలు పట్టడం అంటే ఆత్మని అమ్ముకోడంకాదు, లలితా! తనని అమ్మేసుకోడం అంతకంటె కాదు. అంతా కలిపెయ్యకు."

"మీ పిచ్చిగాని, ఎందుకు కలిపేస్తాను? కాని, నా వల్ల మీకు ఏంపనులు జరుగుతాయో చెప్పలేదు."

"లలితా! మనిషి విలువ ఎంతో తెలుసా? మనిషి శరీరంలో వున్న కెమికల్సు ఖరీదు,రెండో ప్రపంచ యుద్ధానికి ముందు, ఆరు అణాల మూడు పైసలు. ప్రతి వస్తువుని డబ్బుతో కొలిచే బజారులో, ఖరీదులు పెరుగుతున్నాయో, తగ్గుతున్నాయో చెప్పగలవా?"

"చెప్పడం కష్టం."

"పెరుగుతున్నాయి. ఇక నీ


CHAITANYA

కనెక్షన్సు వున్నాయి. చూసేవూ, వాటివల్ల నీ ఖరీదు, మామూలు మనుషుల దానికంటె, చాలా చాలా ఎక్కువ. నిన్ను ఎన్నోసార్లు అమ్ముతాను లలితా! అమ్మని ఎన్నోసార్లు ఎలా చంపేనో, అలాగ."

"ఎందుకలా చంపేసారు, చెప్తారా?"

"నాన్న పోయేడు, అమ్మ పోయింది అని చెప్తే, అప్పుపుట్టడం సులభం, లలితా. అప్పు తీసుకోడం కూడా ఒక ఆర్టేననుకో. బ్యాలీగంజ్‌లో వున్నప్పుడు నాన్నని చంపేను, శ్యాంబజారులో వున్నపుడు అమ్మని. కాలేజీలో స్నేహితురాళ్లల్లో, కలకత్తా నగరం శివార్లలో వున్న, నాతో ఎక్కువ సన్నిహితంగావున్న వాళ్లకి, అమ్మ,నాన్న పోయినట్టు, ఉత్తరాలు రాసి తెలియజేసే వాడిని. అవి చదివి, వాళ్ల ఇంట్లో వాళ్లకి చూపించకుండా, చింపెయ్యమని కూడా రాసే వాడిని. స్నేహితురాళ్ళు డబ్బు పంపడం ఎప్పుడూ మర్చి పోయేవారు కాదు. ఒక స్నేహితురాలి భర్త రైల్వేలో అసిస్టెంట్ పి.ఆర్.ఓ. ఆమె చేతి గాజు అమ్మిడబ్బు పంపిస్తూ,తన భర్త సామాన్యమైన క్లర్కు ఉద్యోగం చేస్తున్నాడనీ, అంతకంటె ఎక్కువ పంపలేననీ రాసింది."

లలిత వస్తున్న నిట్టూర్పుని ఆపుకుంటూ. లైటు ఆర్పేసింది. దివ్యేందుతో, నెమ్మదిగా, "మిమ్మల్ని ఇంతవరకు తెలుసుకోలేక పోయేను. ఇప్పుడే మొదటిసారి,మీ గురించి అర్థం అవుతున్నది."' అంది.


"ఎలా అనిపిస్తున్నది?"

"ఇంటరెస్టింగ్‌గా వుంది. ఇంక పడుకుందామా?"

"పడుకుంటావా? ఇది మన శోభనం రాత్రి."

"అవుననుకోండి."

గది బయట నిలబడి వీళ్ల మాటలు వింటున్న దివ్యేందు చెల్లి, "లవ్ మ్యారేజీల తీరే ఇంకో రకం! కబుర్లు చెప్పుకుంటూనే రాత్రి గడిపేసేరు." అనుకుంది.




దివ్యేందుకి భార్య వల్ల జరుగుతున్న మంచికి, అదృష్టానికి, అతని స్నేహితులందరూ, ఈర్ష్య పడ్డం మొదలు పెట్టేరు.

లలితకి కూడా తన విలువ ఎంత పెరిగిందో తెలిసింది. ఇల్లు కట్టడం కోసం, అప్పుదొరక్క దివ్యేందు నానా అవస్థలూ పడ్డాడు. లోను శాంక్షను అయినా, డబ్బు ఎంతకీ చేతికి రాలేదు."

"తియ్యటి మాటల చిట్కా పని చెయ్యలేదు కాబోలు!" అంది లలిత.

"లేదు, లలితా! గుమాస్తాలు పేమెంటు కానివ్వకుండా అడ్డుపెడుతున్నారు. ______ వాళ్లు కూడా నాలాగే చమ్చాగిరీ చేసి చేసి, జిత్తులమారి వాళ్లు అయి పోయినట్టున్నారు." అన్నాడు దివ్యేందు.

"అయితే?"

"నీకు సాధ్యం, లలితా! నువ్వు అనుకుంటే చాలు ఛెయ్యగలవు. సీతేశ్ ఖస్తగిరి అని నీ స్నేహితురాలి బావగారే అక్కడి సర్వాధికారాలూ వున్న పెద్ద ఆఫీసరు".

"అతని దగ్గరకి వెళ్లమంటున్నారా? కాని అతడు నన్ను పెళ్లిఎప్పుడూ చేసుకోవద్దని సలహా ఇచ్చేవాడు."

"ఎందుకలా?"

"ఆఫీసులో డిపార్టుమెంటు టెస్టులకి కట్టమనీ, సి.ఏ. ఫైయర్ పరీక్షకి కూర్చోమనీ చెప్పేవాడు."

"మంచిదే. అతని మాటే అతనికి అప్పజెప్పు. స్వంత ఇల్లు వుంటే నీవు బాగా చదువుకోగలవని చెప్పు. మనిషికి సెక్యూరిటీ కూడా కావాలి కదా!"

"అతనికి ఈ మాటలు చెప్పాలంటే, అతనితో కొద్దిగా తిరగాలి."

"తప్పకుండా తిరుగు."

"లలిత," మిమ్మల్ని బాగా అర్థం చేసుకున్నట్లే వున్నా, మీ గురించి ఏమీ తెలియనట్టుగా అనిపిస్తోంది. మిమ్మల్ని చూస్తే ఆశ్చర్యంగా వుంది. అంటే, మిమ్మల్ని చూస్తే కొద్దిగా గాభరాగా వుంది." అంది.

సీతేష్ ఖస్తగిరి నుంచి పని రాబట్టుకోడం, ఒక్క నిమిషమే పట్టింది. అతడు పనిలో ఎంతనేర్పరో, అలాగే చాలా పెద్ద మనిషి." మా మరదలి స్నేహితురాలు, లలితవి కదూ? ఎప్పుడు పెళ్లి చేసుకున్నావు? తప్పకుండా. ఇంటి గురించి శాంక్షను అయిన లోను డబ్బు ఎందుకు రాదూ?" అని మూడు మాటల్లో పని చేసేసి లలితని పంపించేసేడు.

ఆ రోజు లలిత ఆఫీసు నుంచి వచ్చేటప్పుడు, చాలా సేపు ఒంటరిగా నడుస్తూ వచ్చింది. తనతో ఆఫీసులో పని చేసే శుభోఘటర్జీ సంగతి ఎంతో జ్ఞాపకం వస్తున్నది. రేపు,"శుభోరా, మనిద్దరం కలిసి,

నడిచి ఇంటి కి వెడదాం." అని అందామా అనుకుంది. కాని, 'మ్యారేజ్ అఫ్ కన్వీనియన్సు' తరువాత అలా అనగలదా? హఠాత్తుగా ఆమె మనసు పాడైపోయింది. సర్ అశుతోష్ విగ్రహం దగ్గర కూర్చుని ఏడవాలనిపించింది. విద్యావ్యాప్తి, ముఖ్యంగా స్త్రీ విద్యా వ్యాప్తి కోసం, ఆరోజున, ఆకాలంలో, ఆవేశంతో ఉన్మత్తుడిలా పని చేసేడు. కాని, ఇంత చదువుకున్నా, లలిత వైవాహిక జీవితం మాత్రం ఈ విధంగా, అర్థం లేకుండా గందరగోళంగా తయారవుతోంది.

దివ్యేందు స్నేహితులందరూ, అతని అదృష్టాన్ని చూసి అసూయతో కుళ్లి పోయేరు. వాళ్లందరూ కలిసి నప్పుడు, ఒకరి భుజాల మీద ఇంకొకరు చేతులు వేసుకుని అతి ప్రేమగా నటిస్తారు. అందులో ఏ ఒక్కరు లేక పోయినా, అతడి మీద అందరు కలిసి, పరోక్షంగా దాడి చేస్తారు. పశు సమాజంలో కూడా ఇలాంటి ఐకమైత్యం అరుదు. వాళ్ల గ్రూపులో వాడైనా, పై వాడైనా, ఒకడి మీద దాడి చెయ్యాలనుకుంటే, అందరూ కలిసి, ఒక్కత్రాటి మీద నిలబడతారు. వాళ్లు, "నిజంగానా?" దివ్యా! అన్నారు.

దివ్యేందు, "వస్తువుల విలువ పెరిగి పోతున్నది. పెళ్లి కోసం అమ్మాయిని ఎంచుకునేటప్పుడు, నేను ఆమె కనెక్షన్సు గమనించేను. ఆమె విలువ చాలా ఎక్కువ బుజువైపోయింది." అన్నాడు.

కొత్త ఇంటికి మారేక దివ్యేందుకి ఏమీ ఇబ్బంది అనిపించలేదు. లలితకి కూడా బాగానే వుంది. దివ్యేందు తల్లి మాత్రం పాత ఇంట్లోనే తన ఆఖరి రోజులు గడిచి పోతే బాగుండును అనుకుంది. దివ్యేందు, "ఏం? కొత్త ఇల్లు బాగు లేదూ? ఇదే అన్ని విధాలా సదుపాయంగా వుంది." అన్నాడు.

లలిత కొద్దిగా నవ్వి, "నా విలువ ఒకవేళ తగ్గిపోతే, అప్పుడు మళ్లీ అమ్మని ఉపయోగించుకుంటారా?" అంది.

"నీ విలువ తగ్గిపోతుందా? బజారులో ఏవస్తువు ఖరీదైనా తగ్గడం అంటూ వుందా?"

"కాని నా విలువ ఇంకెన్ని రోజులు వుంటుందో తెలియడం లేదు."

లలితకి నిజంగానే మతిపోయినట్టు వుంది. ఈ ప్రపంచంలో, అవసరాలకి అంతం అంటూ వుందా?

దివ్యేందుకి కాలునొప్పి చేసింది. ఇన్ఫ్రా రెడ్ రేతో కాచితే నొప్పి తగ్గుతుంది. లలిత ఆఫీసునుంచి తిరిగి వచ్చేటప్పుడు, వాళ్లమేనత్తగారింటికి వెళ్లిదాన్ని ఒక సారి ఇమ్మని అడిగింది.

దివ్యేందుకి ఆఫీసులో ఇంక్రిమెంటు ఇవ్వడంలేదు. అక్కడి పై ఆఫీసరు లలిత అక్కకి బావగారు. ట్రెయిను పాసు కావాలంటే, లలిత చిన్నక్క స్నేహితురాలి భర్తని పట్టుకోవాలి. ఈ రోజు నూనె దొరకడం లేదు, రేపు బియ్యం, ఎల్లుండి బొగ్గులు ____ అన్నిటికీ లలితే వుంది. కలకత్తా లో అన్ని పరిసరాల్లోనూ లలిత బంధువులు, స్నేహితులు, తెలిసిన వాళ్లు ఎంతో మంది వున్నారు.

శుభోఘటర్జీ ఒక రోజు, "లలిత! నీకు నువ్వు కాస్త విలువ ఇవ్వడం నేర్చుకో," అన్నాడు.

"ఎలాగ?

"నువ్వు బొత్తిగా దిగజారి పోవు. నిజంగా దివ్యేందు బాబుకి ఆ ఏడు రూపాయల ఇంక్రిమెంటు రావటం ఆలస్యమైతే కొంప ఏం మునిగింది? దాని కోసం నువ్వు ఆ దత్తారామ్ చుట్టూ అన్ని రోజులు తిరిగే వెందుకు? ఇప్పుడు నిన్ను చూసే సరికి భయం వేస్తున్నది, ఏ పని గురించి అడుగుతావో అని."

లలిత జాలిగా నవ్వింది. ఏ బంధువుల్ని, స్నేహితుల్ని కలిసినా సరిగ్గా ఇదే మాట అంటున్నారు.

"శుభో, నీకు ఆఫీసరుగా ప్రమోషను వస్తున్నదా?"

"న్యాయంగా రావాలి. అన్ని డిపార్టుమెంటు పరీక్షలూ పాసయేను. ఒక్క, నీ దగ్గరే ఫెయిలయేను. కాని, ఏది చెయ్యగలిగినా, చెయ్యలేకపోయినా; దివ్యేందులాగ, నిన్ను ఎవరి దగ్గర కంటే వాళ్ల దగ్గరకి పరిగెత్తేటట్టుచేసేవాడిని కాదు. అతడు మాటల పోగు. ఉత్తి మాటలు చూసే నువ్వు ____"

"వాహ్! అతడు తియ్యటి మాటలు చెప్పే అన్నీ సంపాదించుకుంటాడు కదా!"

"అంటే తనని తను అమ్ముకుంటున్నాడన్న మాట."

"కాకాలు పట్టి పనులు చేయించుకోడం అంటే తనని తను అమ్ము

ఆహ్వానం పత్రికకు చందాలు
పంపించేవారు, చందాలు
D.D ద్వారాగానీ, M.o ద్వారా గానీ
'ఆహ్వానం' పేరుతో
పంపించాలని మనవి.
- ఎడిటర్

కోడం కాదులే."

"దివ్యేందు మాటలు నీ నోటనుంచి వింటూ వుంటే, అవి నీకు అతికినట్టు లేవు, లలితా!"

లలిత ఆఫీసులో తన పని చేసుకోడం మొదలు పెట్టింది.

"ఒక పని చేస్తావా, లలితా?" అన్నాడు మళ్లీ శుభో.


"ఏమిటది?"

"అన్నీ మరిచిపోయి, సి.ఏ. రెండో పార్టు పరీక్షకి కడతావా?"

"ఎందుకో చెప్పు?"

"లక్షణంగా మంచి పిల్లలాగ, పరీక్షకి కూర్చో. తర్వలోనే, ఈ ఆఫీసు ఇంకో బ్రాంచి తెరుస్తున్నారు. ఆఫీసరు కేడరు లోకి నీ పేరు వెళ్లడానికి ఎంతో అవకాశం వుంది." అన్నాడు.

ఆరోజు కూడా లలిత ఆఫీసు




నుంచి ఇంటికి ఒక్కర్తీ నడవడం మొదలు పెట్టింది. మనసులో ఎన్నో ఆలోచనలు. తను ఆఫీసరు అయిపోతుంది! సరిగ్గా ఆఫీసరు అయిపోదామనే కాదు గాని, ఏదో ఒక పనిలో మునిగి పోదామని ఎంతైనా వుంది. బాగా కష్టపడి చదివి, సీనియర్ సి.ఏ. పరీక్షరాసేస్తే నే బాగుంటుంది. అనుకుంది.

కాని తనను తాను ఎంతైనా ఖర్చుచేసేసుకుంది. పుట్టింటి తరఫు బంధువులు, స్నేహితుల, దృష్టిలో తను చాలా చవుకబారుగా అయిపోయింది. దివ్యేందు అవకాశవాది అని అందరికీ అర్థం అయిపోయింది. తను వెడితే ఎన్నో పనులు అవుతాయని, దివ్యేందు ఎక్కడెక్కడ తెలిసిన వాళ్లూ, బంధువులూ వున్నారో, ప్రతి ఒక్క చోటికీ తనని పరిగెత్తించేడు.

నడుస్తూ, నడుస్తూ, లలితకి మళ్లీ ఏడుపు వచ్చింది. తను పెళ్లికి ముందు ఎవరినీ ఏ సహాయం కావాలని అడగలేదు. కాబట్టే, ఇన్ని రకాల మనుషులతో, ఇంతమందితో, తనకి పరిచయం అయి వాళ్లతో సన్నిహితంగా వుండగలిగింది. ఎక్కడికి వెళ్ళినా, ఉద్యోగం కోసం కాళ్లు పట్టుకోడం, ఇంక్రిమెంటుకోసం దేవిరించడం, సిమెంటు కంట్రోలు రేటుకి సంపాదించమని అడగడం, డార్జిలింగు వెడితే, అక్కడ వుండడానికి అద్దె లేకుండా ఇంటికోసం ప్రయత్నించడం - ఇలాంటి వాటి గురించే మాట్లాడాలని వుంటుందా?

ఒక్కొక్క చోటికి వెడితే, అక్కడ కొంతసేపు కూర్చొని ఏవో నాలుగు మామూలు మాటలు మాట్లాడినా, ఎంత హాయిగా వుంటుందో! దివ్యేందుకిగాని అతడి స్నేహితులకిగాని ఇటువంటి సంగతులు అర్థం కానేకావు. వాళ్ళ భార్యల, లేక భర్తల అవసరాల కోసమే, అన్ని చోట్లకీ వెడతారు, అందరితో తిరుగుతారు. అలా వాళ్లని వాళ్లు అమ్మేసుకుంటే, దానికి ప్రతిఫలంగా ఏదో ఒక లాభం పొందుతారు. అయితే, వాళ్ల మనసుల్లో వాళ్లు సిగ్గు పడకుండా ఎలా వుండగలుగుతున్నారో లలితకి అర్థంకాదు. ఇప్పటికి ఒకే ఒక్క చోటు వుంది - తను ఏ సహాయం కోరనిది - అది శుభో దగ్గర. శుభో ఇంతవరకూ, ఏ పెద్ద ఆఫీసరూ కాడు. అందుచేత, దివ్యేందు, అతని గురించి ఎక్కువ పట్టించుకోలేదు. కాని శుభో ఆఫీసరు అయితే? లలితకి పూర్తిగా మనస్సు పాడైపోయింది. తరువాత ఏమవుతుంది?

ఈ లోగా దివ్యేందుకి హఠాత్తుగా పెద్ద కోరిక కలిగింది - వాళ్ల నాలుగు సంవత్సరాల పెళ్లి రోజు ఘనంగా జరుపుకుందామని. తల్లి ఈ మధ్యనే పోయింది. తండ్రి ముందరే పోయేడు. అన్నదమ్ములకీ, అక్కచెల్లెళ్లకీ, ఎందుకో, దివ్యేందు అంటే పీకలదాకా కోపం. దివ్యేందు, "నువ్వు అందరినీ మనం అంటే అసూయ పడేటట్టు, చేసేసేవు. అందరూ, నీ లాంటి భార్యని సంపాదించుకోవాలని తెగ ఆరాట పడిపోతున్నారు". అన్నాడు. లలిత, "అదేమంత కష్టం? మొదట ఏ అమ్మాయి ఏ ఆఫీసులో పని చేస్తున్నాదో, ఆమె ఉద్యోగం ప్రోస్పెక్ట్స్ ఎంతవరకూ వున్నాయో కనుక్కోవాలి. ఆ తరువాత ఆమె బంధువులు, స్నేహితులు ఎలాంటి పెద్ద పొజిషన్సులో వున్నారో, వివరాలు తెలుసుకోగానే, ముందుకి ఉరికెయ్యటమే, " అంది.

దివ్యేందు నవ్వుతూ, చూపుడువేలు బెదిరిస్తున్నట్టుగా చూపించి, "ఏం, హాస్యంగా వుందా? అల్లరి పిల్లా! అదికాక, మన ప్రేమ? ఎప్రోచ్ క్యాలుక్యులేటెడ్ అనుకో. కాదనను. కాని ఇప్పుడు మన మధ్య అన్నిటి కంటె ఎక్కువది ప్రేమే, అది నీకు తెలియదూ ?" అన్నాడు.

"మీకు తెలిస్తే చాలు". అంది తియ్యగా నవ్వుతూ లలిత.

"పెళ్లిరోజు కోసం నీకేం కావాలో అడగవా?"

"లేదు, నేను ఇంతవరకు, నాకోసం

ఏమైనా కావాలని అడగలేదు. అడగను".

"నువ్వు అడగకుండానే, నీకు నేను అన్నీ ఇస్తున్నాను. నా ప్రేమ, ఒక అందమైన ఇల్లు, చిన్న సంసారం".

"అవును, ఇచ్చేరులెండి".

పెళ్లిరోజు పార్టీకి దివ్యేందు స్నేహితులందరూ వచ్చేరు. అందరూ వయసులో చిన్నవాళ్లు, యువకులు. వాళ్లదీ, దివ్యేందుదీ జీవితాదర్శం ఒక్కటే. వాళ్లు ఒకే లక్ష్యం వైపు దృష్టి వుంచి ముందుకి పోతున్నారు.

"దివ్యేందులాగ మేమంతా లక్కీ కాదు". అన్నాడు శైబాల్, భారమైన గొంతుతో. అతడు కొంచెం లావుగా తెల్లగా వుంటాడు. అమల్ భార్య, కరచి చెయ్యి పట్టుకుని, ఒక పక్కకి తీసుకుని వెళ్లి, ఏదో బోధ పరచడం మొదలు పెట్టేడు. కరచి మొదట్లో అల్సరుతో బాధపడేది, మధ్యలో ప్రేమ వల్ల బాధపడింది, ఇప్పుడు లావెక్కి పోయి బాధపడుతోంది. ఏదో ఒక రోగంతో బాధపడితేనేం, ఆమె పెద్ద ఉద్యోగం సంపాదించుకోడంతో, అమల్ స్థితిగతులు, పూర్తిగా మారిపోయేయి. శైబాల్‌తో ఆమె, "హౌడుయు కండెమ్ జెన్నిఫర్? శరీరం అమ్ముకోడం అంటే తనని తను అమ్ముకోడం కాదు". అని అనడం లలిత చెవినిపడింది.

లలిత టీ కప్పులలో పోస్తూ పోస్తూ, ఆ మాట విని ఉలిక్కిపడింది. దివ్యేందు మాటలలాంటివి, దివ్యేందు మాటలే!!

ముఖం ఎత్తి చూసింది. గదిలో కొంతమంది యువతీయువకులు. వాళ్ల వయసు ఆదర్శాల కోసం, ఆవేశంతో త్యాగం చేసే వయసు, నిస్వార్థంగా ప్రవర్తించే వయసు. ప్రాణ సమానంగా అందరినీ ప్రేమించే వయసు. కానీ వీళ్లు?

"మనం అందరం జీవితం అనే జ్వరంతో బాధపడుతున్నాం", అని చెవి దగ్గర గట్టిగా అరిచేడు, శైబాల్. నిజంగానే వీళ్లందరూ జ్వరంతో బాధపడుతున్నారని, లలితకి అనిపించింది. అందరూ పేపర్ బ్యాక్ నవలలు చదువుతారు. కొత్తగా రిలీజు అయిన ప్రతి సినిమా చూస్తారు. "ఇన్నిరోజులకి మనం ఇంట లెక్ట్రిసిటీ (?) గాలి, నీరు మన దేశానికి తీసుకొచ్చేం," అన్నాడు శైబాల్, మాంసం ఛాప్ బుగ్గలోకితోస్తూ.

వాళ్లది ఇంకొక రకం జీవితం, ఇంకోపరిధి. అన్ని గ్రహాలూ ఒకే గాడిలో తిరగవు. లలిత టీ కప్పులలో పంచదారవేసి కలుపుతూనే వుంది. వీళ్లు ఇప్పటికీ, రాత్రి పూట మద్యం తాగి రోడ్డు మలుపుల్లో నిలబడి, అసభ్యమైన మాటలు మాట్లాడుతారు. కాని చూడ్డానికి మనుషులు ఎంత అందంగా, ఆరోగ్యంగా కనిపిస్తారో! వాళ్ల అభిప్రాయాలతో కలియనివాళ్లని, ఏకీభవించని వాళ్లని పట్టుకుని కొట్టడానికి కూడా వాళ్లు వెనక తియ్యరు. ఆడవాళ్లు, శరీరం అమ్ముకోడం అంటే, వాళ్లని వాళ్లు అమ్ముకోడం కాదు అంటారు! మగవాళ్లు తియ్యటి మాటలతో కాకా పట్టడం అంటే వాళ్లని వాళ్లు అమ్ముకోడం కాదు అంటారు.

"భవిష్యత్తులో మనమే వుంటాం, ఇంకెవ్వరూ వుండరు" అన్నాడు, దివ్యేందు బల్ల మీద గుద్ది. ' టీ తాగినా నిషా ఎక్కుతుందేమిటి చెప్మా!' అనుకుంది లెక్కల ఆనర్సు చదివిన లలిత. నిజానికి, వీళ్లందరూ అబ్సర్డుగా కనిపిస్తున్నారు ఆమెకి. వాళ్ల కళ్ల ముందు చప్పట్లు కొట్టి, 'ఇదిగో, పులి అంటే భయం వేస్తుందా?' అని అడాగలనిపించింది, లలితకి. లేకపోతే, చేతిమీద అగ్గిపెట్టెని డాన్సు చేయించడం లేదా వేళ్ళతో నక్కముఖం నీడ గోడమీద పడేటట్టు చేసి చూపించడం చెయ్యాలనిపించింది. ఎక్కడో చదివింది, ఎవరో పెద్ద పేరున్న శాస్త్రజ్ఞుడు, అయిన్‌స్టీనే కాబోలు, శాస్త్రవేత్తల సభకి వెళ్లి, కత్తిమీద బటానీ గింజని ఆడించి, అగ్గిపుల్లల మ్యాజిక్కు చేసి చూపించి వచ్చేసేడట!

వీళ్లకి దేనిమీద, దేనికోసం ఇంతకసి? దివ్యేందు "లలితా"? అని పులిలా గర్జిస్తూ వచ్చేడు. "ఇది విన్నావా? శుభో ఛాడుజ్జీ హ్యాజ్ కిక్‌డ ద బకెట్!" అన్నాడు. ఉద్రేకం వల్ల అతని నోటి నుంచి 'ఛటర్జీ' అనడానికి బదులు, 'ఛాడుజ్జీ' అని వచ్చింది.

"అదేమిటి? శుభో చనిపోయేడా?" అని అంది గాభరాగా లలిత.

"లేదు లేదు. అవేం మాటలు?" అని హాహా అంటూ గట్టిగా నవ్వి, "నువ్వు ఏమాటైనా, బొత్తిగా లిటరల్‌గా తీసుకుంటావు. నేను చెప్పబోతున్న దేమిటంటే, అందరినీ వెక్కిరిస్తున్నట్టు, శుభో సి.ఐ.టిలో పెద్ద ఆఫీసరు ఉద్యోగం సంపాదించుకున్నాడు. ఈసారి చూసుకో, శైబాల్! లలిత చక్కగా ఒక ఫ్లాటు చవుకలో సంపాదించుకొస్తుంది. ఈ ఇల్లు అద్దెకిచ్చేసి, మేము అక్కడికి మారిపోతాం, చూస్తూవుండు" అన్నాడు.

## రాష్ట్రస్థాయి తెలుగు సాహిత్య వ్యాస సంపుటుల పోటీ

శ్రీధాత నామ సంవత్సరాది (20-3-1996 బుధవారం) విజయభావన 11వ వార్షికోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయిలో తెలుగు సాహిత్య వ్యాససంపుటుల పోటీ నిర్వహించి, వార్షికోత్సవ సభలో ఉత్తమ వ్యాస సంపుటికి బహుమతి ప్రదానం చేయాలని నిర్ణయించారు.

1985 ఉగాది తరువాత ప్రచురితమై వుండాలి.

అనువాదాలు అంగీకరించబడవు. ప్రతులు విధిగా పంపాలి.

ఉత్తమ వ్యాస సంపుటికి రు 516/-ల నగదు బహుమతి, ప్రశంసాపత్రం, సంస్థ జ్ఞాపిక రచయితకు అందచేస్తారు.

ప్రధాన కార్యదర్శికి ఎంట్రీలు చేరవలసిన ఆఖరు తేదీ. ఫిబ్రవరి 20.

చిరునామా :

డా॥ ఎ. గోపాలరావు

25-5-15, సుబ్రహ్మణ్యం పేట,

విజయనగరం - 535 002 (ఆం.ప్ర.)

లలితకి ఏడుపు వచ్చింది. "శుభో ఇదా నువ్వు నాకు చేసిన ఉపకారం' శుభో మన మధ్య ఇంకేం లేదా' స్ఫటికంలా, తెల్లటి, స్వచ్ఛమైన స్నేహం కాని స్నేహం చాలా విలువైంది. ఎంత ఓదార్పు, సుఖాన్నీ ఇచ్చేది! ఇప్పుడ నువ్వు పై స్థాయికి వెళ్ళేవు. దివ్యేంద నన్ను నీ దగ్గరకి తరిమితేనే గాః ఊరుకోడు". అని మనసులో బాధపడుతు అనుకుంది.

"డార్లింగ్! ఏడుస్తూన్నావెందుకు?' అంటూ, పాపిట మధ్య ఎర్రటి సింధూరంతో, నుదుటి మీద బొట్టుతో, కంటికి చలవ జోడుతో, నెయిల్ పాలిష్ వేసిన చేతివేళ్ల పొడుగాటి గోళ్లతో, కరచి లలితకెదురుగా వచ్చి నిలబడింది. గదిలో సీలింగువైపు చూస్తూ, "యు మేక్ మి ట్రూలీ, ట్రూలీ జెలస్" అంది.

మర్నాడు ఆఫీసుకి వెళ్ళేక ఈ సంగతులన్నీ శుభోకి చెబ్దామనుకుంది. లలిత. కాని, శుభో నవ్వు ముఖం చూసి, ఆమె మనస్సు సంతోషంతో నిండిపోయింది. డిపార్టుమెంటులో అందరూ శుభోకి వీడ్కోలు పార్టీ ఇచ్చేరు. పూరీలు, ఆలూర్ దమ్‌కూర, మిఠాయిలు తిని, మెడలో పూలమాలతో, నవ్వుముఖంతో, శుభో, "వేను వెడుతున్నాను. కాని, నా మాట జ్ఞాపకం పెట్టుకో. పరీక్ష తప్పకుండారాయి" అన్నాడు లలితతో.

"రాస్తాను" అంది.


"మా ఆఫీసుకి రా, లలితా!" అన్నాడు.

"వస్తాను. ఇంక నువ్వు పెళ్లి చేసేసుకో".

"చేసుకుంటాను. అన్ని ఏర్పాట్లు చేసుకున్నాను. అమ్మాయిని ఎంచడం మాత్రం, అమ్మ మీదే భారం అంతా వేసేను" అన్నాడు.

ఈ మాటలు విని లలితకి ఎంతో సంతోషం వేసింది.

"అంతా బాగుంటుంది. బంగారం




లాంటి నిన్ను చేసుకునే అమ్మాయి ఎవరో చాలా అదృష్టవంతురాలు". అంది.

"శుభో నవ్వి, "ఇందుకోసమే, నువ్వంటే నాకెంతో ఇష్టం. నీతో తప్ప, ఇంకే అమ్మాయితోనైనా, ఇలాంటి స్వచ్ఛమైన స్నేహం అయివుండునా? చెప్పు. ఎవరు ఇలాంటి సహృదయతతో కూడిన సలహా ఇస్తారు?

శుభో ఆఫీసరుగా ఇంకో ఆఫీసులో జాయినయేడు. అటువైపు దివ్యేందు నెమ్మది నెమ్మదిగా పులిలాగ మారేడు. మొదట్లో, బొత్తిగా పులిపిల్లలాగ, తరువాత చిరుత పులి, ఆఖరికి అడవిలో పెద్దపులిలాగా తయారయి, లలితని నతాయించేడు. 'శుభో దగ్గరకి వెళ్లు, శుభో దగ్గరికి వెళ్ళు! ఆమె చెవిలో జోరీగలాగ గీ పెట్టేడు. "మనకొకఫ్లాట్ కావాలి, ఒక్క ఫ్లాట్, ఈ ఇల్లు అద్దెకిచ్చేద్దాం, ఫ్లాట్ లోవుందాం, లలితా!" ఆమెకి ఊపిరి సలపనివ్వకుండా చేసేడు.

లలిత ఒకరోజు శుభోకి ఫోన్ చేసి, "ఎప్పుడైనా నువ్వు, ఎవరైనా అయోగ్యులు అడిగితే, ఇళ్ళకి వాటికీ, ఎలాట్‌మెంట్ అదీ ఇచ్చేవని విన్నానంటే ........ "అంది. "లేదు, లలితా! నేను ఇన్‌కర్రప్టిబుల్‌గా వుంటాను". అని జవాబిచ్చేడు, శుభో.

కాని దివ్యేందు ఇన్‌ఫ్లెక్సిబుల్. అతనికి కావాలి! కావాలి! ఫ్లాట్ కావాలి! శుభో లలిత ఫ్రేండు కాబట్టి, ఫ్లాట్ కావాలి! అన్నీ కావాలి అతనికి. వస్తువుల ధరలు పెరిగిపోతున్న ఈ రోజుల్లో, ప్రస్తుతం వుంటున్న ఇల్లు అద్దెకిస్తే డబ్బు వస్తుంది, తక్కువలో ఫ్లాటు దొరికితే ఎంత లాభమో! అందుకే అది కావాలి. ఎక్కడైనా, ఏదైనా లాభసాటిగా దొరికే అవకాశం వుంటే, అది తప్పక దివ్యేందుకి కావాలి. 'వెళ్లు, లలితా, వెళ్లు అని దివ్యేందు లయబద్ధంగా పాడడం మొదలు పెట్టేడు. 'నీపాత స్నేహితుడి దగ్గరకు వెళ్ళు, నీ ప్రేమికుడు అయివుండేవాడు, అతని దగ్గరకు వెళ్లు, లవ్ నెవ్వర్ డైస్. లలితా, శుభో నీ మాట వింటాడు" అన్నాడు.

లలిత శుభో దగ్గరకి వెళ్ళింది.

"వాట్ మేక్స్‌యుథింక్, నీకు ఫ్లాటు ఎలాట్‌మెంటు ఇప్పిస్తానని?" అన్నాడు.

"నీ దగ్గర నాకు విలువ లేదు, శుభో?"

"కొద్దిసేపు ముందుకూడా వుండెను. కాని ఇప్పుడు, నిల్ లలితా.

మనిషికి ఇప్పుడు ఏం విలువ లేదు. చాలా చవుక, అన్నిటి కంటె చవుక. హ్యూమన్ బీయింగ్స్ హ్యావ్ నో వాల్యూ ఏజ్ ఏ కమోడిటీ. తన ప్రవర్తనతోటీ వ్యవహరించే తీరు తోటీ, మనిషి తనని తాను విలువైన వస్తువుగా చేసుకోగలడు. ఇప్పుడు, ఈ ఇన్‌ఫ్లేషన్ రోజుల్లో, నిన్ను



"లిటిల్ మిస్ -95", ఆషిక

# ఆకట్టుకున్న హెల్త్ బేబీ షో




'హెల్తీబేబీ-95' తుషారచందన్‌కు కిరీటధారణ చేస్తున్న నెల్లూరు R.D.O.,కుమారి శ్రీదేవి



లిటిల్ మాస్టర్ -95' అజితేష్‌కు కిరీటధారణ చేస్తోన్న కుమారి శ్రీదేవి.

నెల్లూరులోని శ్రీధర్ చిన్నపిల్లల ఆస్పత్రి ఇటీవల హెల్త్ బేబీషో - 95ను మనోరంజకంగా నిర్వహించింది. చిట్టి చిట్టి బాబులతో, బుజ్జి బుజ్జి పాపలతో ముచ్చటగా సాగింది ఈ వేడుక. శ్రీధర్ చిన్నపిల్లల ఆస్పత్రిలోని పురిటి పిల్లల ప్రత్యేక విభాగం మన రాష్ట్రంలోనే అత్యాధునిక విభాగం. ఈ హెల్త్ బేబీ షోలో 146 మంది పాల్గొన్నారు. ఏడాదిలోపు చిన్నారులకు నిర్వహించిన హెల్త్ బేబీ -95ను తుషారచందన్, రెండు, మూడు బహుమతులను కుమార రాజీ, గీతా సాయివర్ష, అభినందన బహుమతులను హర్షిత్, బుజ్జీగెలుచుకున్నారు.

లిటిల్ మిస్ -95 (ఏడాది నుండి 3 సంవత్సరాలలోపు బాలికలు) ను ఆషిక, రెండు, మూడు బహుమతులను కీర్తనారాయ్, మానసలక్ష్మి, అభినందన బహుమతులు సింధుజ, సాదియ, అనీషగెల్చుకున్నారు. లిటిల్ మాస్టర్ - 95 (ఏడాది నుండి మూడేళ్ళ లోపు బాలురు) ను అజితేష్, రెండు, మూడు బహుమతులను లిఖిత్ రాణారెడ్డి, పృథ్వీమనోహర్, అభినందన బహుమతులు అశ్విని హెబ్బార్, కె.వి. యోగేశ్ గెల్చుకున్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నెల్లూరు ఆర్డీవో కుమారి టి. కె. శ్రీదేవి విజేతలకు కిరీటధారణ చేశారు.



"నాటీబాయ్" - అనురాగ్

నువ్వు చాలా చవుకబారుగా చేసేసుకున్నావు. వినలేదా? రెండో ప్రపంచ మహాయుద్ధం తరువాత, ఎన్నో యూరోపియన్ దేశాల్లో, ఒక బస్తా నోట్లు ఇచ్చినా ఒక సబ్బు బిళ్ళ దొరికేది కాదట" అన్నాడు.

లలిత నవ్వి, "శుభో, నువ్వు నన్ను రక్షించేవు. నేను నిజంగా ఫ్లాటు ఎలాట్‌మెంటు కోసం నీ దగ్గరకి రాలేదు. నీకు కంగ్రాట్యులేషన్స్ చెప్పడానికి వచ్చేను. పెళ్ళి సక్సెస్ అయెటట్టు చూడు. నా శుభాకాంక్షలు!" అంది.

దివ్యేందు ఆ సాయంకాలం ఇంటికి వెళ్లి చూస్తే లలిత లేదు. లలిత వెళ్లిపోయింది. ఆమె తన బట్టలు, పుస్తకాలు అవి కొన్ని తీసుకెళ్లింది, కొన్ని వదిలేసింది. భయంగా, తొందరలో, ఏవి చేతికందితే అవి తీసుకుని పారిపోయినట్టుగా వుంది. దివ్యేందు పేర, ఒక కాగితం మీద, కొన్ని మాటలు రాసి పెట్టింది.

"మ్యారేజ్ ఆఫ్ కన్వీనియన్సు నుంచి నాకు ఏమీ అక్కరలెదు. ఈ రోజు నాకు విముక్తి కావాలి, అది దొరికిందని నా మనస్సుకి తెలిసింది. కనుక నే వెళ్లిపోతున్నాను. నన్ను వెతకడానికి ప్రయాస పడకండి. నేను సి.ఏ. పూర్తి చేసి, నా కెరీరు బాగు చేసుకోడానికి వెళ్లిపోతున్నాను.

"రెండు మాటలు, మీకు తెలియనివి చెప్పి వెడుతున్నాను. తియ్యటి మాటలతో పనులు చేయించుకోడం అంటే తనని తాను అమ్ముకోడమే ఎప్పుడైతే మీరు కాకాలు పట్టడం మొదలు పెట్టేరో, మీలో మీరంటూ లేరు. యు ఆర్ కంప్లీట్‌లీ సోల్డు అవుట్".

"ఇంకొక మాట. వస్తువుల ఖరీదు పెరగడం అంటే ఇన్‌ఫ్లెషన్. వస్తువుల ధరలు పెరిగినప్పుడు వాటి విలువ తగ్గిపోతుంది. ప్రస్తుతం, నాకు ఏ మాత్రం విలువలేదని ఇప్పుడే తెలుసుకున్నాను. మీ దగ్గర నేను ఇప్పుడు చెల్లని వస్తువుని. మనిషి విలువ తాలూకు ఎకనామిక్సు మీకు తెలియవు"

ఇట్లు
లలిత.